ఇంద్రజాల ప్రదర్శనలో మన మాంత్రికుడు

- వన్ మినిట్ మేజిక్ కాంపిటేషన్‌లో ఉత్తమ ప్రతిభ
- విశిష్ట సేవలకు గాను జాదూరత్న అవార్డు అందుకున్న సింగరేణి కార్మికుడు
- మేజిక్ హరిని అభినందించిన కళాకారులు

కోల్‌సిటీ, నవంబర్ 5 : ఇంద్రజాల ప్రదర్శన కోల్‌బెల్ట్ మాంత్రికుడు, సింగరేణి కార్మికుడు, కళాకారుడు మేజిక్ హరి అద్భుత ప్రదర్శనతో మెప్పించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 39వ ఇంద్రజాల మహోత్సవం అమరావతి మేజిక్ ఫెస్టివల్‌లో గోదావరిఖనికి చెందిన మేజిక్ హరి వన్ మినిట్ మేజిక్ కాంపిటేషన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపాడు. నిర్వాహకులు, అతిథుల చేతుల మీదుగా బహుమతితో పాటు చాలా యేళ్లుగా ఇంద్రజాల రంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకు జాదూరత్న అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జేవీఆర్, ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎల్ ప్రసాద్, రెండు రాష్ట్రాల సీనియర్ ఇంద్రజాలికులు బోస్, ఎస్ మనోహర్, అలీ, రంగ్రేజ్, ఎన్ఆర్ కరెంట్, శ్రీనివాస రెడ్డి, మల్లేశం, విజయ్‌ఉకమార్‌తోపాటు దాదాపు 200 మంది మెజీషియన్లు పాల్గొన్నారు. కాగా, హరిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మేజిక్ రాజా, ప్రధాన కార్యదర్శి యతిరాజ్ కాస, నరేన్, దశరథం, బండి శంకర్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్, లాఫింగ్ క్లబ్, గోదావరి కళా సంఘాల సమాఖ్య ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి గోపాల్ రావు, వంగ శ్రీనివాస్, దయానంద్ గాంధీ, అమరేందర్, ఉపేందర్, దామెర శంకర్, కనకం రమణయ్య, చంద్రపాల్, గుర్రం శ్రీనివాస్, సతీశ్ హర్షం వ్యక్తం చేశారు.

జాదూరత్న అవార్డుతో హరిని సత్కరిస్తున్న అతిథులు

చిన్నయ్యను గెలిపించుకుంటాం

- బెల్లంపల్లి నియోజవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఆయనే రావాలి
- శాంతిఖని గని పిట్ కార్యదర్శి శ్రీనివాస్

స్టేషన్‌రోడ్డు కాలనీలో మద్దతు తెలుపుతున్న టీబీజీకేఎస్ నాయకులు

బెల్లంపల్లి, నవంబర్ 5 : బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని శాంతిఖని గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు స్టేషన్ రోడ్డు కాలనీలో ఆదివారం రాత్రి టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు టీబీజీకేఎస్, వార్డు తరుపున మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్‌రోడ్డు కాలనీ అభివృద్ధికి చిన్నయ్య ఎనలేని కృషి చేశారని తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే దుర్గం చిన్నయ్యను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ, నాయకులతో విజిత్‌రావు, పార్టీ నాయకులు

ఆకట్టుకుంటున్న మ్యానిఫెస్టో

- బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు
- నస్పూర్‌లో ఇంటింటా ప్రచారం
- దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్ల అభ్యర్థన
- బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక..

సీసీసీ నస్పూర్, నవంబర్ 5: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నదని నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఆదివారం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ జబీన్‌హైమద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, తదితర నాయకులు ఫ్లడ్‌కాలనీ, తదితర వాడల్లో ఇంటింటా తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులకు పలు కుటుంబాలు మంగళహారతులతో స్వాగతం పలికాయి. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. దివాకర్‌రావు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశారని వివరించారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు పవన్, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నీలం సదయ్య, కాశీరావు, కాటం రాజు, దగ్గల మధు, గర్సె భీమయ్య, చెల్ల విక్రమ్, సాజిద్, నోముల నరేందర్, ఆకుల నరేందర్, వంగపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

అరుణక్కనగర్‌లో 200 మంది బీఆర్ఎస్‌లో చేరిక..

శ్రీరాంపూర్, నవంబర్ 5 : నస్పూర్ ఏరియా శ్రీరాంపూర్‌లోని 7వ వార్డు అరుణక్కనగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, కోల్‌బెల్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోయిన సమ్మయ్య వారి అనుచరులు 200 మంది ఆదివారం మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, కౌన్సిలర్ చీడం మహేశ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కుంబం రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజిత్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ అమలు చేస్తున్న, చేయబోయే ప్రజా సంక్షేమాలపై, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి పెట్టం నరేశ్, మాజీ ఎంపీటీసీ సిద్ధం తిరుపతి, నాయకులు సుంకెనపెల్లి రమేశ్, బండి తిరుపతి, డాక్టర్ నగేశ్, ఐతె రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్ : ఫ్లడ్‌కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ కమిటీ సభ్యులతో ప్రధాన కార్యదర్శి రియాజ్

శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ కమిటీ

శ్రీరాంపూర్, నవంబర్ 5 : శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ హమ్మద్ పాల్గొని, నూతన కార్యవర్గాన్ని నియమించారు. శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడిగా తిప్పారపు సారయ్య, కార్యదర్శిగా వీ అనిల్‌రెడ్డి, కోశాధికారిగా మీస కొమురయ్య, సహాయ కార్యదర్శులుగా దర్గం రవికిరణ్, వెంకటేశ్వర్లు, ఆరెల్లి రమేశ్, డీ శ్రీనివాస్, కొట్టె సురేశ్, కే శ్రీనివాస్, కిరణ్, టీ నవీన్, బీ శ్రీనివాస్, పందుల ప్రతాప్, ఐత వెంకటస్వామి, ఓకారి సుధాకర్, ఆనిల్‌కుమార్, ఎస్ వలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా చంద శివాజీ, మహేశ్, రమేశ్, శ్రీకాంత్, సాయి, కండె సమ్మన్న, ఈ సురేశ్, మల్లారపు సదయ్య, కొండా మురళీ, చెవుల శ్రీనివాస్, నస్పూర్ శ్రీనివాస్, రవికుమార్, కోండ్ర నర్సయ్య, కోమల్ రెడ్డి, పాయం రాజశేఖర్, మల్లేశ్, రాధాకృష్ణ, ఉపేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి గోళ్ల సత్యనారాయణ, మందమర్రి ఉపాధ్యక్షులు జీవన్‌జోయెల్, జక్కుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

కాసిపేట, నవంబర్ 5 : హర్యానాలో ఇటీవల జరిగిన సాఫ్ట్ బేస్ బాల్ జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ తరుపున రాణించిన క్రీడాకారులను కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గంగారాం అభినందించారు. ఈ మేరకు వారిని శాలువాలతో సన్మానించారు. జిల్లాకు చెందిన సోమగూడెం క్రీడాకారులు డేనియల్, సాయి కృష్ణ జాతీయ స్థాయి పోటీల్లో మహారాష్ట్రతో 6-4తో విజయం సాధించి సెమీ ఫైనల్‌లో మధ్యప్రదేశ్‌తో 10-9తో విజయం సాధించారు. వారిని అభినందించిన వారిలో వాలీబాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిద్ధయ్య, అతి కేటి సందీప్ కుమార్, సాఫ్ట్‌బేస్ బాల్ రాష్ట్ర కోచ్ ఉప్పులేటి వెంకటేశ్ ఉన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్ఐ గంగారాం

కవి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న కవులు

అలరించిన కవి సమ్మేళనం

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 5 : దీపావళి పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల కాలక్షేప మండపంలో ఆదివారం సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ఆధ్వర్యంలో డా.దాసరి శ్రీనాథ్ గౌడ్ అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. పొనకంటి దక్షిణ మూర్తి ముఖ్య అతిథిగా, ముత్యబోయిన మలయశ్రీ, అల్లాడి శ్రీనివాస్, శ్రీమతి స్వరూపా పట్వర్ధన్, విశ్వేశ్వర శర్మ, దుర్గం రాజేశం, మేడ సమ్మయ్య విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కవులు గొల్లపల్లి బ్రహ్మయ్య, నోముల చంద్రశేఖర్, ఎర్రోజు శర్మ, రామస్వామి, భూపతి సంతోష్, ఎల్కపెల్లి మల్లేశ్, కవయిత్రులు అర్పిత, రజిత, సుబ్బాయమ్మ, కాసం సునీత.. దీపావళి అంశంపై కవితాగానం చేసి అందరినీ అలరించారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరినీ సంస్థ పక్షాన శాలువాలతో ఘనంగా సన్మానించారు.